



# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

ఆదివారం, ఆగస్టు 10, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




# రాఖీ వేడుకల్లో కెసిఆర్

హైదరాబాద్: రాఖీ పౌర్ణమి సందర్భంగా బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్‌కు ఆయన సోదరీమణులు రాఖీ కట్టారు. ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో అక్కాచెల్లెళ్లు కలిసి కెసిఆర్‌కు హారతి పట్టి, రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించి ఆశీర్వదించారు. ఈ వేడుకలలో కెసిఆర్ సతీమణి శోభమ్మ, కెసిఆర్ అక్కలు లక్ష్మీబాయి, జయమ్మ, చెల్లెలు వినోదమ్మ పాల్గొన్నారు.

**ఈసారి రాఖీకి వేడుకలకు దూరంగా కెటిఆర్, కవిత**

ప్రతీ రాఖీ పౌర్ణమికి తమ అనుబంధాన్ని చాటే అన్నా చెల్లెళ్లు కెటిఆర్, కవిత ఈసారి మాత్రం దూరంగా ఉన్నారు. ప్రతి ఏటా అన్న కెటిఆర్‌కు క్రమం తప్పకుండా రాఖీ కట్టే కవిత ఈ సారి కట్టలేకపోయారు. ఇటీవల ఓ టివి ఇంటర్వ్యూలో ఈసారి మీ అన్న కెటిఆర్‌కు రాఖీ కడతారా..? అని కవితను అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ, రక్త సంబంధం వేరు..రాకీయాలు వేరు కచ్చితంగా మా అన్నకు రాఖీ కడతాను అని కవిత చెప్పారు. కాగా, శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా.. అన్నకు రాఖీ కట్టేందుకు వస్తానంటే తాను హైదరాబాద్‌లో లేనని, కలవలేనని చెప్పినట్లుగా కవిత సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. రాఖీ వేడుకల గురించి కొందరు విలేకరులు కవితను సంప్రదించగా, అన్న కెటిఆర్ బెంగళూరులో ఉన్నట్లు చెప్పారని, ప్రస్తుతం తాను హైదరాబాద్‌లో అందుబాటులో లేనని మెసేజ్ పెట్టారని తెలిపారు. అందుకే రాఖీ వేళ అన్నకు దూరంగా ఉండాల్సిన పరిస్థితి ఉందని చెప్పారు. కెటిఆర్ బెంగళూరులో ఉండటమే ఇందుకు కారణమా.. లేక కొన్నాళ్లుగా పార్టీ పరంగా నెలకొన్న విబేధాలు కారణంగా నిలిచాయా? అని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# హిమాయత్‌సాగర్ వద్ద గేట్‌వే ఆఫ్ హైదరాబాద్: సీఎం రేవంత్

- నగరానికి ముఖద్వారంగా ఎత్తయిన ఐకానిక్ టవర్
- అద్భుత పర్యాటక ప్రాంతంగా బాపూఘాట్ పరిసరాలు
- బహుళ ప్రయోజనాలుండేలా మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు
- అధ్యయనం, డిజైన్ల పనులు వేగవంతం చేయండి
- అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం



హైదరాబాద్: మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును బహుళ ప్రయోజనాలు ఉండేలా రూపకల్పన చేయా లని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్‌కు ముఖద్వారంగా ఉన్న హిమాయత్‌సాగర్ గాంధీ సరోవర్ వద్ద ఔటర్ రింగ్‌రోడ్డుపై గేట్ వే ఆఫ్ హైదరాబాద్ పేరిట ఐకానిక్ టవర్‌ను నిర్మించాలని సూచించారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుపై సీఎం శనివారం పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు స్వాగతం పలికేలా గేట్ వే ఆఫ్ హైదరాబాద్ ఉండాలని తెలిపారు. ఓఆర్ఆర్‌కు ఒక వైపున ఎకో థీమ్ పార్క్ అభివృద్ధి చేసి, మరోవైపు బాపూఘాట్ దిక్కున భారీ ఐకానిక్ టవర్ నిర్మించాలని ఆదేశించారు. అందుకు తగిన డిజైన్లు రూపొందించాలని సూచించారు. బాపూఘాట్ చుట్టూ ఉన్న ప్రాంతాన్ని అందరినీ ఆకట్టుకునేలా డిజైన్ చేయాలని చెప్పారు. హిమాయత్ సాగర్ దగ్గర అప్రోచ్ రోడ్ నుంచి అత్తాపూర్ వైపు వెళ్లేందుకు కొత్త ఫ్లైఓవర్ నిర్మించాలని.. గాంధీ సరోవర్ చుట్టూ ఈ ఫ్లైఓవర్ కనెక్టివ్ కారిడార్‌లా ఉండాలని తెలిపారు. గాంధీ సరోవర్ వద్ద నిర్మించే ఐకానిక్ టవర్ ప్రపంచంలోనే ఎత్తయిన టవర్‌గా ఉండాలని సీఎం సూచించారు. ఐకానిక్ టవర్ తదితర వాటికి డిజైన్లు రూపకల్పన చేసి,

(మిగతా 2వ పేజీలో)

# ఐదు పాక్ జెట్ల కూల్చివేత

- ఆపరేషన్ సిందూర్ భారతీయ వాయుసేన విజయవంతమైన చర్య
- ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్‌సింగ్



ఆపరేషన్ సిందూర్ భారతీయ వాయుసేన నిర్వహించిన విజయవంతమైన సైనిక చర్య అని ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ చెప్పారు. ఉగ్రవాద శిబిరాల ధ్వంసానికి ఉద్దేశించిన ఈ దాడులలో మనం ఐదు పాకిస్థానీ ఫైటర్ జెల్లను కూల్చేశాయని తెలిపారు. ఇందులో ఒకటి అతి పెద్ద విమానం అని వివరించారు. శనివారం ఇక్కడ జరిగిన ఎయిర్ చీఫ్ మార్షల్ ఎల్ఎం కత్రే 16వ స్మారకోపన్యాస సభలో ఈ విషయాలను ఆయన తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌కు పలు ప్రత్యేకతలు ఉన్నాయి. భారతీయ వాయుసేన ఇంతకు ముందెన్నడు జరపని తీవ్రస్థాయి సైనిక చర్యగా నిలిచిందన్నారు. ఆపరేషన్ సిందూర్‌లక్ష్యం విజయవంతం అయిందని పరోక్షంగా వివరించారు. పాక్ స్థావరాల్లో ఉన్న కొన్ని ఎఫ్ 16లు ఒక ఎడబ్లుసి హాంగర్‌ను కూల్చివేయడం జరిగింది. ఈ దశలో ఆ వైపున ఐదుగురు పైలట్లు మృతి చెందినట్లు

(మిగతా 2వ పేజీలో)

# ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్లాంట్లు

- పంచాయతీ భవనం నుంచి సచివాలయం వరకు ఏర్పాటు
- పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ ఖాళీ భూముల్లో కూడా..
- వెంటనే ఖాళీ భూములు, భవనాల వివరాలు పంపండి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం భట్టి ఆదేశం





## ట్యాపింగ్ జరగలేదని కెటిఆర్ ప్రమాణం చేస్తావా? నేను చేయడానికి రెడీ : బండి సంజయ్



## భారత్-ఒమన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం








# భారతీయ సంప్రదాయంలో 'రాఖీ పౌర్ణమి' విశిష్టమైన స్థానం కలిగి ఉంది

## భారతీయం చైర్మన్ డాక్టర్ రమేష్ సాగర్

## ప్రతి ఆడబిడ్డ ఆత్మవిశ్వాసంతో స్వావలంబనతో అన్ని రంగాలలో ఎదగాలి: జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : హయత్ నగర్ లక్ష్మీ భవాని నగర్ లో భారతీయం చైర్మన్ డాక్టర్ రమేష్ సాగర్ నివాసంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా వారి సోదరీమణులు – అక్క, చెల్లెలు డాక్టర్ రమేష్ సాగర్ , గణేష్ సాగర్ వారిరువురికి సంప్రదాయ పద్ధతిలో హారతి ఇచ్చి, కుంకుమ దిద్ది, తీపిని తినిపిస్తూ రక్ష ధారణ చేశారు. ఈ సందర్భంగా భారతీయం చైర్మన్ డాక్టర్ రమేష్ సాగర్ మాట్లాడుతూ భారతీయ సంప్రదాయంలో రాఖీ పౌర్ణమి విశిష్టమైన స్థానం కలిగిందని అన్నారు, అన్న చెల్లెల బాంధవ్యానికి, బాధ్యతకు ప్రతీకంగానే దీనికి ఎక్కువ గుర్తింపుగా ప్రస్తుత వ్యావహారిక కాలంలో కనబడ్డప్పటికీ, ధర్మ రక్షణ నేపథ్యము కూడా మన ఇతిహాసాల్లో మరియు చరిత్రలో సుస్పష్టంగా కనబడుతుంది. మహా భారత ఇతిహాసంలో రక్షాబంధన ప్రసక్తి మనకు కనిపిస్తుంది అన్నారు, ధర్మరాజు కృష్ణుడిని రక్షాబంధన విశేషాలను గురించి అడిగినప్పుడు కృష్ణుడు రక్ష ధారణ వలన కలిగే మేలును ఆయనకు వివరించాడు. రక్ష ధారణతో సంవత్సరమంతా దుష్ట, ప్రేత, పిశాచ బాధ ఉండదని, అనారోగ్యాన్ని అశుభాన్ని పోగొడుతుందని కృష్ణుడు చెప్పినట్టుగా మనకు కనబడుతుంది. అసురులనెదిరించ శచీదేవి ఇంద్రునకు ఇచ్చిన రక్ష ధారణ అయినా, మొగలుల తలతెంచ రాజపుత్ మగువ తన పెనిమిటికి కట్టిన రక్ష ధారణ అయినా,వెన్నంటి రక్షించు అన్నా.. అంటూ ప్రతి అన్న చేయికి చెల్లెలు వేసే రక్ష ధారణ అయినా ఒకే ధ్యేయం, ఒకే లక్ష్యం దుష్ట శిక్షణ, ధర్మరక్షణ. గణేష్ సాగర్ మాట్లాడుతూ భారతీయ కుటుంబ విలువలకు, అన్నాచెల్లెళ్ల అనురాగ బంధానికి ప్రతీక అయిన రక్షాబంధన వేడుకను కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.

## అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ

## బికే యాదవ్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బద్దుల మురళీకృష్ణయాదవ్





వార్త మిర్రర్, మల్కాజిగిరి: అన్న చెల్లెల అనుబంధానికి రాఖీ పండుగ నిదర్శనమని బి కే యాదవ్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బద్దుల మురళీకృష్ణ యాదవ్ పేర్కొన్నారు. రాఖీ పండుగ సందర్భంగా సంస్థాన్ నారాయణపురం గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మురళీ యాదవ్ మాట్లాడుతూ తమ అక్క, చెల్లమ్మలకు జీవితాంతం తాము తోడుగా ఉంటామని రాఖీ పండుగ పర్వదినాన వారి సోదరులు ప్రమాణం చేస్తూ పండుగ శుభాకాంక్షలు తెలుపుతారని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ సోదరి సోదరులతో ఆనందోత్సవాల మధ్య పండుగ జరుపుకోవాలని సూచించారు.

# పుతిన్, ట్రంప్ భేటీ 15న

## నాలుగేళ్ల తర్వాత జరుగబోతున్న ముఖాముఖి చర్చలు

## ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ముగించేలా పుతిన్‌పై ఒత్తిడి పెంచే అవకాశం



వాషింగ్టన్: ప్రపంచ దేశాలు ఆసక్తికరంగా ఎదురు చూస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధినేత పుతిన్ భేటీకి వేదిక, తేదీ ఖరారయ్యాయి. ఈ నెల 15వ తేదీన అలస్కాలో ఇరువురు నేతలు సమావేశం కాబోతున్నారు. డొనాల్డ్ ట్రంప్ ఈ విషయం స్వయంగా వెల్లడించారు. పుతిన్‌తో తన భేటీ గురించి శనివారం సోషల్ మీడియాలో పోస్టు చేశారు. వచ్చే శుక్రవారం రష్యా అధ్యక్షుడిని కలుసుకోబోతున్నట్లు తెలిపారు. ఇద్దరు నేతలు ముఖాముఖి సమావేశం అవుతుండడం నాలుగేళ్ల తర్వాత ఇదే మొదటిసారి కావడం విశేషం. ఉక్రెయిన్–రష్యా యుద్ధాన్ని ముగించే దిశగా పుతిన్‌ను ట్రంప్ ఒప్పిస్తారా? అనేది చర్చనీయాంశంగా మారింది. రష్యా నుంచి ముడిచమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై ట్రంప్ టారిఫ్‌ల మోత మోగించారు. భారత ఉత్పత్తులపై ఏకంగా 50 శాతం సుంకాలు విధించారు. అంతేకాకుండా రష్యా ప్రత్యర్థి దేశమైన ఉక్రెయిన్‌పై సైనిక సాయం భారీగా పెంచబోతున్నట్లు ప్రకటించారు. ఈ తరుణంలో ట్రంప్, పుతిన్ భేటీ విశేష ప్రాధాన్యం సంతరించుకుంది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత యూరప్‌లో సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న అతిపెద్ద యుద్ధం ఉక్రెయిన్%-%రష్యా సమరమే. దీనికి సాధ్యమైనంత త్వరగా తెరదించాలని ట్రంప్ పట్టుదలతో ఉన్నారు. పుతిన్‌ను కలుసుకోబోతున్నట్లు ఇటీవల హఠాత్తుగా ప్రకటించి, అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు.

### ఒకప్పటి రష్యా భూభాగమే అలస్కా

పుతిన్, ట్రంప్ సమావేశానికి అలస్కా వేదిక అవుతుండడం మరో విశేష పరిణామం. అలస్కా 1867 దాకా రష్యా సామ్రాజ్యంలో అంతర్భాగమే. అప్పటి జార్ చక్రవర్తి అలెగ్జాండర్–2 ఈ ప్రాంతాన్ని అమెరికాకు విక్రయించారు. బ్రిటిష్ సైన్యం దీన్ని ఆక్రమిస్తుందన్న భయంతో అప్పటికప్పుడు అమ్మకానికి పెట్టారు. ఎకరాకు ఒక డాలర్ చొప్పున అమ్మేసినట్లు చెబుతుంటారు. 19వ శతాబ్దంలో ప్రపంచంలో ఇది అతిపెద్ద రియల్ ఎస్టేట్ లావాదేవీల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. ప్రస్తుతం అలస్కా భూభాగం విలువ 10 బిలియన్ డాలర్లు(రూ.8.75 లక్షల కోట్లు) ఉంటుందని అంచనా. బంగారం సహా సహజ వనరులకు లోటులేని ప్రాంతం అలస్కా. అమెరికా విస్తీర్ణంలో ఐదింట ఒక వంతు అలాస్కా ఉంటుంది. అలస్కాతో రష్యాకు విడదీయరాని అనుబంధం ఉంది.

### ఆగస్టు 15న సమావేశం ఎందుకు?

ఇక ఇద్దరు కీలక నాయకుల భేటీ కోసం నిర్ణయించిన తేదీకి కూడా చెప్పుకోదగ్గ ప్రాధాన్యం ఉంది. ఆగస్టు 15వ తేదీ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తేదీ అని మనకు తెలుసు. కానీ, ఎక్కువ మందికి తెలియని సంగతి ఏమిటంటే.. రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తేదీ ఆగస్టు 15. జపాన్ చక్రవర్తి హిరోహితో లొంగుబాటు ప్రకటనతో ఈ యుద్ధం ముగిసింది. ఈ ఏడాది ఆగస్టు 15న రెండో ప్రపంచ యుద్ధానికి 80 ఏళ్లు పూర్తికాబోతున్నాయి. 1945 ఆగస్టు 15న రెండో ప్రపంచ యుద్ధానికి తెరపడగా సరిగ్గా రెండేళ్లకు ఇండియాకు స్వాతంత్ర్యం లభించింది. జపాన్‌లో మిత్రదేశాల సైన్యాన్ని లార్డ్ లూయిస్ మౌంట్‌బాటెన్ ముందుండి నడిపించారు. విజయం చేకూర్చి పెట్టారు. అదే మౌంట్‌బాటెన్ ఇండియా గవర్నర్ జనరల్ హోదాలో 1947లో స్వాతంత్ర్య దినాన్ని ఆగస్టు 15గా నిర్ణయించారు. అది ఆయనకు ఇష్టమైన తేదీ కావడమే ఇందుకు కారణం. ప్రస్తుతం ఆగస్టు 15వ తేదీన పుతిన్, ట్రంప్ కలుసుకోబోతున్నారు.



## రేవంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సంజీవరావు

హైదరాబాద్, వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిని ఢిల్లీలోని వారి అధికారిక నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బందరిగల్లా సంజీవరావు, వివేకానంద డివిజన్ అధ్యక్షులు యాదగిరి, మేడ్చల్ మల్కాజిగిరి ఎస్సీ సెల్ కో కన్వీనర్ కె. చెన్నయ్య, కూకట్పల్లి నియోజకవర్గ నాయకులు కుమార్ యాదవ్, నర్సింలు, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## అన్నాచెల్లెళ్ల అక్క తమ్ముళ్ల అనుబంధానికి ఆప్యాయతకు ప్రతీక రాఖీ పౌర్ణమి

### ::: స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : నారాయణపురం మండల స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, ప్రముఖ న్యాయాలు రాపర్తి వెంకటేష్ గౌడ్, యువ పారిశ్రామికవేత్త రాపర్తి సంతోష్ గౌడ్, నివాసంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు, వారి సోదరి అన్నలకు సాంప్రదాయ పద్ధతులలో హారతినిచ్చి, కుంకుమ దిద్ది, తీపిని తినిపిస్తూ రక్షాధారణ చేశారు, ఈ సందర్భంగా రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల, అక్క తమ్ముళ్ల అనుబంధానికి, అనురాగానికి, ఆప్యాయతకు ప్రతీక రాఖీ పౌర్ణమి పండుగ అన్నారు, ప్రతి ఆడబిడ్డ, ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాలలో ఎదగాలని మనసారా కోరుకుంటూ భారతీయ కుటుంబ విలువలకు అన్నాచెల్లెళ్ల అనురాగ బృందానికి రక్షాబంధన్ వేడుకను ఆనందోత్సవాలతో జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు

## హిమాయత్‌సాగర్ వద్ద గేట్‌వే ఆఫ్ హైదరాబాద్: సీఎం రేవంత్


రెండు నెలల్లో టెండర్లు పిలిచేందుకు వీలుగా పనుల వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. తాగు నీటితోపాటు వరద నీటి నిర్వహణకు వీలుగా మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్ ఉండాలని సీఎం అన్నారు. వివిధ దేశాల్లో అమల్లో ఉన్న ప్రాజెక్టుల నమూనాలు పరిశీలించాలని పురపాలక శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్ తాగు నీటిని హైదరాబాద్ నగర అవసరాలు తీర్చేందుకు మరింత సమర్థంగా వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. స్థలం వృథా కాకుండా మూసీ పరీవాహక ప్రాంతం ఇరువైపులా భూగర్భంలో భారీగా వాటర్ స్టోరేజ్ సంప్‌లు నిర్మించి.. అక్కడి నుంచి నీటి సరఫరా జరిగేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు.

# ఐదు పాక్ జెట్ల కూల్చివేత

తమకు సమాచారం ఉందని వివరించారు. సరిహద్దులకు ఆవల దాదాపు 300 కిలోమీటర్ల దూరంలో ఈ చర్య జరిగిందని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ దశలో పలు మానవరహిత వైమానిక వాహనాలు (యుఏవి(, డ్రోన్లు, కొన్నిరకాల క్షిపణుల ధ్వంసం జరిగింది. వీటి శకలాలు భారతీయ భూభాగంలో పడ్డాయని వివరించారు. మనకు నిర్దిష్ట రీతిలో అందిన ఇంటలిజెన్స్ సమాచారంతో పాకిస్థాన్‌లోని షహబాజ్ జకోబాబాద్ ఎయిర్‌ఫీల్డ్‌పై దాడికి దిగినట్లు వివరించారు. అక్కడి ప్రధాన బిల్డింగ్‌పై దాడి జరిగింది. అదే విధంఆ సుక్కుర్ ఎయిర్‌బేస్ వద్దనే పాకిస్థాన్‌కు ఎక్కువగా నష్టం వాటిల్లిందని తెలిపారు. తాము సాగించిన దాడి ఇంతకు ముందెన్నడూ లేని రీతిలో సాగిన సర్ఫేస్ టు ఎయిర్ దాడి అని చెప్పారు. 80 నుంచి 90 గంటల వ్యవధిలోనే లక్షాల ఛేదన జరిగింది. తీవ్రనష్టం జరగదని గ్రహించే పాక్ సైనిక చర్య నిలిపివేతకు ప్రాధేయపడిందని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం గురించి పైగా పాక్ వైపు జరిగిన నష్టం గురించి భారతదేశం సైనిక విభాగం నుంచి స్పందన వెలువడటం ఇదే తొలిసారి.

## ట్యాపింగ్ జరగలేదని కెటిఆర్ ప్రమాణం చేస్తావా? నేను చేయడానికి రెడీ: బండి

కరీంనగర్: ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 'మీరు నాకు రక్ష ! నేను మీకు రక్ష ! మనమంతా ఈ దేశానికి, ధర్మానికి రక్ష !! అంటూ దేశం కోసం, ధర్మం కోసం పనిచేయాలనే చెప్పే దీక్షా వ్రతం ఈ రక్షా బంధన్, దేశ, ధర్మ రక్షణా దీక్షాను చేపడుదామని ఆశిస్తూ హిందూ బంధువులకు రక్షా బంధన్ శుభాకాంక్షలు' తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాధాకిషన్ రావు వాంగ్మూలంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పేరు చెప్పారని బండి సంజయ్ గుర్తు చేశారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిందని ఎంఎల్‌సి కవిత కూడా చెప్పారని, ఆమె కూడా లీగల్ నోటీసులు ఇస్తారా? అని అడిగారు.




## రూ. 7లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులు 9మందికి పంపిణి చేసిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్

మిర్యాలగూడ, ఆగస్టు 9:–( వార్త మిర్రర్) మిర్యాలగూడ విద్యానగర్ కాలనీలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ స్వగృహంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) కిందశనివారం మిర్యాలగూడ నియోజకవర్గం వ్యాప్తంగా మండలాలలోని 9 మంది లబ్దిదారులకు 7 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాపాలనలో రైతుసంక్షేమ, ప్రజా సంక్షేమ పనులతో ముందుకు సాగుతున్నాధన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే పేదలకు సంక్షేమం సాధ్యమని ఆయన అన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ, వేములపల్లి కాంగ్రెస్ మండలాల అధ్యక్షులు కాకునూరీ బసవయ్యగౌడ్, మాలి కాంతరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పల సైదులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహబూబ్అలీ, బక్కరెడ్డి, చలపతిరావు, కోటేశ్వరరావు శ్రీనివాస్, లక్ష్మణ్ గౌడ్, జవహర్, నెహ్రు, నాగరాజ్, హరీష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఎస్టీ గర్ల్స్ హాస్టల్లో ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘ నేతలకు రాఖీ కట్టిన విద్యార్థినిలు

మిర్యాలగూడ , ఆగస్టు 9:–( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోనీ గిరిజన బాలికల వసతిగృహంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. విద్యార్ధినిలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి గొప్పతనాన్ని వివరించారు. కార్యక్రమంలో మాల మహానాడు విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్, తెలంగాణ మాదిగ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి పర%శీ%గి సురేష్, మాల మహానాడు నియోజకవర్గ నాయకులు తాళ్లపల్లి రమేష్, ఎమ్మార్పిఎస్ నాయకులు మిడతపల్లి సత్యం, గిరిజన నాయకులు ధనావత్ అశోక్, శ్రీనునాయక్ పాల్గొన్నారు.



## సోదర సోదరీమణుల ప్రేమకు ప్రతిరూపం రక్షాబంధన్

### మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్

ప్రత్యేక ప్రతినిధి ( వార్త మిర్రర్ ) ఆగస్టు09:భువనగిరి పట్టణ 23వ వార్డు మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ సోదరి కొల్లూరీ సుధారాణి రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ రక్షాబంధన్ కట్టడం జరిగింది ఈసందర్భంగా మాట్లాడుతూ అన్న చెల్లెళ్లకు అక్క తమ్ముళ్లకు మధ్య అప్యాయత ఎన్నేళ్లయిన ఉండే బంధమే రక్షాబంధన్ అన్నారు, రక్తసంబంధం ఉన్నా లేకున్నా అనురాగం పంచే తమ్ముళ్లకు కంటికి రెప్పల్లో చూసుకుని, అన్నయ్యలకు హాని కలగకుండా ఇంటి ఆడపడుచులు కట్టే రాఖిని ఎంతో పవిత్రత ఉంటుందని అన్నారు భువనగిరి పట్టణ 23వ వార్డు సోదర సోదరీమణులకు ఆత్మీయ బంధాన్ని చాటే రాఖీ పౌర్ణమి పండుగను ఆనందోత్సహాలలో మధ్య జరుపుకోవాలని ఆ భగవంతుని కోరుకుంటూ అందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు



## సీసీ రోడ్డు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నామని జగన్నాదము

ప్రత్యేక ప్రతినిధి ( వార్త మిర్రర్) ఆగస్టు 09 :తెరట్పల్లి గ్రామానికి ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను 15 లక్షల మంజూరు చేయించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు ఈరోజుఎస్సీ కాలనీలో సిసి రోడ్స్ శంకుస్థాపన చేసారు కార్యక్రమములో మండల కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు నామని జగన్నాధము,మాజీ సర్పంచ్ వీరమళ్ళ శ్రీశైలం, గ్రామ శాఖ అధ్యక్షులు గిరి శంకర్,బండారి రాములు, ఇంద్రారెడ్డి,బెధరకోట శ్రీనివాసులు,వీరమళ్ళ మల్లేష్,బరిగెల లక్ష్మయ్య బొట్ట ముత్తయ్య,రవి, బండారి ఆంజనేయులు,వెంకన్న,వల్లూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బీహార్‌లో ఓట్ల తొలగింపు

**అడ్డదారుల్లో ఎన్నికలు గెలవాలనే బిజెపి కుట్రలు**

**సిఇసిపై ఎఐసీసీ నేత రాహుల్ పోరాటానికి ప్రజాస్వామ్యవాదులు మద్దతివ్వాలి**

**డిసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంకర్ నాయక్**

మిర్యాలగూడ, ఆగస్టు 9:– (వార్త మిర్రర్) కేంద్ర ఎన్నికల సంఘం (సిఇసి) : బీహార్ రాష్ట్రంలో ఓట్ల తొలగింపు నిర్ణయాన్ని వ్యతిరేకించాలని ఎఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన ఆందోళనకు ప్రజాస్వామ్య వాదులు మద్దతు ఇవ్వాలని నల్లగొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్ కోరారు. శనివారం ఆయనింట్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దొడ్డిదారిన ఎలా ఎన్నికలు గెలవాలి, ఎలా రాష్ట్ర ప్రభుత్వాలను పాడగొట్టాలనే ఆలోచన తప్ప బిజెపి ప్రజా సంక్షేమం కోసం పని చేయదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సంఘాన్ని తమకు అనుకూలంగా మార్చుకొని అడ్డదారిన ఓట్ల తొలగింపు కార్యక్రమం చేపట్టారని విమర్శించారు. ఎన్డీఏ కూటమికి ఓట్లు వేయని ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీల ఓట్లను జాబితాల నుండి తొలగించి అక్రమాలకు పాల్పడుతుందని ఆరోపించారు. బీహార్ రాష్ట్రంలో 65 లక్షల ఓట్లను తొలగించడం సరైనది కాదన్నారు. పౌరసత్వం పేరిట ఓట్లను తొలగించుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. మళ్లీ అధికారం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక అడ్డదారులు తొక్కుతుందని ప్రజలందరూ గ్రహించి కేంద్ర ప్రభుత్వ, ఎన్నికల సంఘం చర్యలను వ్యతిరేకించాలని కోరారు.




ప్రజాస్వామ్యవాదులు ఇలాంటి చర్యలను ఉద్యమాల ద్వారా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. బిసి ప్రధానిగా రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించెందుకు ఆమోదం తెలపకపోవడం విచారకరమన్నారు. రిజర్వేషన్ విషయంలో బిఆర్ఎస్, బిజెపిలు రకరకాలుగా బురద పూస్తున్నారని, మానుకోవాలని మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మిర్యాలగూడ, వేములపల్లి కాంగ్రెస్ మండలాల అధ్యక్షులు కాకునూరీ బసవయ్యగౌడ్, మాలి కాంతరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పల సైదులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహబూబ్అలీ, బక్కరెడ్డి, చలపతిరావు, కోటేశ్వరరావు శ్రీనివాస్, లక్ష్మణ్ గౌడ్, జవహర్, నెహ్రు, నాగరాజ్, హరీష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## యాదాద్రి జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు

### హాజరైన కలెక్టర్ భాస్కరరావు, గిరిజన శాఖ అధికారి నాగిరెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు,గిరిజన శాఖ అధికారి నాగిరెడ్డి , నంద్యాల బేరి లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ నాయకులు గణేష్ నాయక్ , ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్ నాయక్ పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ తరతరాల నుంచి అణిచివేతకు, అభివృద్ధికి నోచుకోని గిరిజన ఆదివాసి బతుకుల్లో వెలుగులు నింపినటువంటి అనేకమంది త్యాగమూర్తుల ఫలితంగా ఈరోజు ఆదివాసి గిరిజనులకు హక్కులను ఆత్మ గౌరవాన్ని అనుభవిస్తున్నారు అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఇంకా అభివృద్ధికి నోచుకోలేని గుడాలు మరెన్నో ఉన్నాయి ఇప్పటికీ కనీస మౌలిక వసతులు గాని రోడ్డు గాని పాఠశాలలో లేని పల్లెలు గుడాలు ఇప్పటికి ఉండటం చాలా బాధాకరమైన విషయం, దేశంలో అన్ని వర్గాల ప్రజలు అన్ని తెగల ప్రజలు అభివృద్ధి చెందినప్పుడే మారుమూల గూడాలు పల్లెలు తండాల్లో ప్రభుత్వ పొలాలు అందినప్పుడే అది సంపూర్ణ ప్రజాస్వామ్యానికి నిదర్శనం అని తెలియజేశారు అదేవిధంగా విద్యార్థులను ఉద్దేశించి గొప్పగా చదువుకొని తల్లిదండ్రుల ఆశయాలను సాధించాలని చదువుతూనే మన బతుకులు




మారుతాయి అని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాజేష్ నాయక్, మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు సురేష్, భాస్కర్ నాయక్, చిరంజీవి నాయక్, రాజు నాయక్, హాస్టల్ వార్డెన్స్ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు



## శివ భక్త మార్కండశ్వరదేవాలయంలోయజ్ఞోపదారణ

సంస్థాన్ నారాయణపూర్ ఆగస్టు 09 (వార్తమిర్రర్) నారాయణపూర్ మండల కేంద్రంలోని శివ భక్త మార్కండశ్వర స్వామి దేవాలయంలో రాఖి పౌర్ణమి మరియు నూలు పుట్టినరోజు సందర్భంగా శనివారం యజ్ఞోపదారణ, హెూమం నిర్వహించి సామూహిక జంజాలుదారాణం నిర్వహించారు. అనంతరం రాపోలు సత్తయ్య,పద్మ ల జ్ఞాపకార్థం వారి కుమారుడు కృష్ణస్వామి,పవిత్ర దంపతులు భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు సూరపల్లి కుచేలు,ఆలయ ప్రధాన కార్యదర్శి గుర్రం వెంకటేష్,ఉపాధ్యక్షులు చెరుపల్లి లక్ష్మయ్య,మిర్యాల రాజరత్నం కోశాధికారి ఏలే నరసింహ,సహాయ కార్యదర్శి చిలుకూరి శ్రీనివాస్ ప్రచార కార్యదర్శులు మేకని శ్రీనివాస్, కర్నాటి నవీన్,కార్యవర్గ సభ్యులు మాకం యాదగిరి, దోర్నాల అంజయ్య, గంజి రాములు మేకల రామకృష్ణ, సురేపల్లి రాములు,సింగం భాస్కర్, పున్న విజయ్ కుమార్, చేనేత సహకారసంఘము మాజీ అధ్యక్షులు చిలుకూరి అంజయ్య,మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సింగం కృష్ణ,పద్మశాలి సంఘం అధ్యక్షుడు సురపల్లి జనార్ధన్, చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షుడు సంగిశెట్టి లక్ష్మీనారాయ, ఆలయ అర్చకులు చిట్యాల నరేష్ పంతులు పాల్గొన్నారు





## ఎమ్మెల్సీ శంకర్ కు రాఖీ కట్టిన దామరచర్ల టీజీటీడబ్లుఆర్ఎస్ విద్యార్థినిలు

మిర్యాలగూడ/దామరచర్ల,ఆగస్టు 9:–( వార్త మిర్రర్) మండలం లోని తెలంగాణ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో శనివారం ఘనంగా రక్షాబంధన్ వేడుకల్లో చిన్నారులతో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ గడిపారు. పాఠశాలలో శంకర్ నాయక్ రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొని విద్యార్థినిలకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థినిలు ఆయనకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థుల సమస్యలను తెలుసుకుని ఆర్ఓ ఇప్పిస్తానన్నారు. అదేవిధంగా విద్యార్థుల సమస్యలు ఏమైనా ఉంటే దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్సీకి పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది శాలవలతో సత్కరించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు గాజుల శీను, కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు ఉన్నారు.



## శివభక్త మార్కండేయ మందిరంలో ఘనంగా రక్షబందన్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 9 జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట లోని శివ భక్త మార్కండేయ, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి, శ్రీ జ్ఞాన సరస్వతి మాత దేవాలయం లో రక్షాబంధన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ భారతీయులందరూ కూడా దేశానికి రక్షణ లాగా నిలవాలని,రాఖీ పండగ అనేది సోదర సోదరీమణుల బంధుత్వాన్ని దృడంగా నిలుపుతుందని అన్నారు. అనంతరం భక్తులు ఒకరికొకరు రాఖీ కడుతూ నీకు నేను రక్ష నీవు నాకు రక్ష మనిద్దరం దేశానికి ధర్మానికి రక్ష అంటూ రాఖీలు కట్టడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



## అమ్మా దయ ఉంటే అన్ని ఉన్నటే..

### అమ్మావారి నామ స్మరణతో మారుమ్రోగిన శివాలయం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 9 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని... అల్లీపూర్ గ్రామములో గల శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భముగా సాయంకాలం గ్రామములో గల మహిళలు ఆలయములో ఎంతో భక్తి శ్రద్ధలతో శ్రీలలితదేవి పారాయణ క్రమమును అలయ పూజారి గురులింగు మఠం విక్రమ్ ఆధ్వర్యములో పారాయణ కార్యక్రమము రెండు సంవత్సరాలు పూర్తిచేసుకుని మూడవ సంవత్సరం లోనికి అడుగిడన వేళ కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు.. రాత్రి సమయంలో శ్రావణ మాసం నిత్య భజన కార్యక్రమము లో భాగంగా వరాలక్ష్మీదేవి శ్రావణ శుక్రవారం ను పురస్కరించి హనుమాన్ భజనమండలి వారి ఆధ్వర్యంలో అమ్మా వారి పాటలతో శివాలయం మారు మ్రోగినది అని భజనమండలి అధ్యక్ష, కార్యదర్శి చిట్యాల భూమయ్య, నామని లక్ష్మీనర్సయ్య తెలిపినారు.... ఇట్టి కార్యక్రమము లో హనుమాన్ భజనమండలి అధ్యక్షులు చిట్యాల భూమయ్య, ప్రధాన కార్యదర్శి నామని లక్ష్మీ నర్సయ్య భజనమండలి సభ్యులు, మిట్టపల్లి దామోదర్, అనుమల్ల మల్లేశం, వేముల వెంకటయ్య, బండారు ముత్తయ్య, బొమ్మకంటి సురేష్, ఉరుమడ్ల వాసు, ఎంబారి మల్లేశం, ఎల్లశ్వరం అశోక్, ఎండపల్లి శేఖర్, పొలాస ప్రభాకర్, సాగి వినోద్ రావు, వేణురావు, కొప్పుల గంగారెడ్డి మరియ మాతలు ఎక్కువ సంఖ్య లో ఫాల్గొన్నారు. ఉప్పుమడుగు, అయోధ్య గ్రామములకు సంబంధించిన భజనమండలి సభ్యులు తదితరులు ఫాల్గొన్నారు...

# వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 9 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామం లో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 10 లక్షలతో, సింగర్రావుపేట గ్రామంలో 10 లక్షలతో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్. సింగారావు పెట్ లో మారంపల్లి మహేష్ కు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి, కిష్టంపెట్ గ్రామంలో గ్రామ సఫాయి మహంకాళిరాజం, గంగరాజు కు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్. రక్షా బంధన్ పండుగ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కి రాఖీ కట్టిన మహిళలు. కిష్టంపేట గ్రామంలో శ్రీ శివ భక్త మార్కండేయ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి శ్రీ జ్ఞాన సరస్వతి మాత దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు జగిత్యాల ఎమ్మెల్యే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా జగిత్యాల పట్టణంలో 4520 డబల్ బెడ్ రూం ఇండ్ల ను నిర్మించడం జరిగిందని అన్నారు. రుణ మాఫీ రైతు భరోసా తో రైతుల పక్షపాతి గా తెలంగాణ ప్రభుత్వం. మహాలక్ష్మి ఇందిరా శక్తి మహిళ, గృహ జ్యోతి, సన్న బియ్యం, రేషన్ కార్డులు పంపిణీ తో బీద మధ్యతరగతి ప్రజలు ఆనందంగా ఉంటున్నారని అన్నారు. దశాబ్ద కాలం తర్వాత రేషన్ కార్డుల పంపిణీ తో అందరికీ ఆహార భద్రత, సంక్షేమ పథకాలు అమలు లో ప్రాధాన్యం. ఇందిరమ్మ ఇండ్ల తో సొంతింటి కల సాకారం కానుంది. జగిత్యాలకు మంజూరు అయిన 3500 ఇండ్లలో 2300 ఇండ్లు నా చేతుల మీదుగా ఇచ్చే అవకాశం కల్పించిన ముఖ్య మంత్రి కి ధన్యవాదాలు. అత్యధిక ఇండ్లు గ్రామాల్లో ఇచ్చే అవకాశం కల్పించే అవకాశం లభించింది. ఉమ్మడి జిల్లా లో అత్యధిక నిధులు జగిత్యాల కు మంజూరు అయ్యాయి. ఎస్సీ సబ్ ప్లాన్ ఈ జి ఎస్ నిధులు తో అత్యధిక పనులు జగిత్యాల లో జరుగుతున్నాయి..



ప్రభుత్వం ముఖ్యమంత్రి తో కలసి పనిచేసి, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కోసం పనిచేస్తా అన్నారు. స్తానిక సంస్థలలో కాంగ్రెస్ పక్షాన ప్రజలు ఉండాలని మరింత అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రావు, రామచందర్ రావు, జానా స్వరూప గోపి , జాన సారిక గంగాధర్, గాజర్ల రవి గౌడ్, యం ఏ ముకీద్, భీమయ్య, జోగినిపెల్లి తిరుపతి గౌడ్, సిరిపురంసత్తయ్య, మోరపు శంకర్, శేఖర్ రెడ్డి, బొంతల ఆదిరెడ్డి, సత్తవ్వ, కచ్చకాయల శేఖర్, పూదరి లక్ష్మి, ఆడెపు హరికృష్ణ, చిలుక శ్రీనివాస్, చంద్ పాషా, రహీమ్, మ్యాకల పురుషోత్తం, నర్సయ్య, సాయి రెడ్డి, దేవయ్య, రామ్ రెడ్డి, జీవన్ రెడ్డి, రాజమౌళి, రాజు, జగన్, వేణు, ఏఈ ప్రసాద్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల హక్కులను పరిరక్షణకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే బాలు నాయక్





దేవరకొండ ఆగష్టు 09 వార్త మిర్రర్ ఆదివాసి సమాజ అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో విద్య ఆరోగ్యం ఉపాధి అవకాశాలను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ అన్నారు.దేవరకొండ పట్టణంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం – గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో అధికారులు,నాయకులు,విద్యార్థులు,ఆదివాసీ సంఘాల నాయకులతో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ....ప్రాచీన చరిత్రకు ,సంస్కృతికి, సంప్రదాయాలకు,నిరాడంబరతకు నిలువుటద్దం గా నిలిచే జీవనశైలి ఆదివాసుల సొంతం.ప్రకృతిమాత బిడ్డలైన గిరిపుత్రులకు ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.స్వాతంత్ర్య భారత దేశంలో ఆదివాసీ గిరిజన ప్రజలు ఇంకా సమానత్వం కోసం, హక్కుల కోసం,పోరాటాలు చేస్తూ,భూమి కోసం,భుక్తి కోసం, వివక్ష లేని సమాజం కోసం ఇంకా ఉద్యమిస్తూనే ఉన్నారని ఆదివాసీల హక్కులను పరిరక్షణకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. గిరి పుత్రులు, వనవాసీలు ప్రత్యేకమైన ఆచార, సంస్కృతీ, సాంప్రదాయాలను కలిగి ఉంటారని చెప్పారు. ఆదివాసీల ఉనికి, మనుగడ,హక్కుల పరిరక్షణకు గాను ప్రపంచవ్యాప్తంగా ఆగష్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జరపాలని ఐక్యరాజ్యసమితి 1994 లో ప్రకటించిందని తెలిపారు. ఆనాటీ నుంచి ఆగష్టు 9న ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసీ దినోత్సవం జరుపబడుతూ ఆదివాసీల హక్కుల పరిరక్షణకు నూతన మార్గాల అన్వేషణ, సంస్కృతీ, సాంప్రదాయ విశిష్టతను చాటి, వారి విద్య, వైద్య, భూ హక్కుల సాధన, మౌళిక వసతుల కల్పన దిశగా భారతదేశమంతా చర్చించుకునే దినంగా ఓ ప్రత్యేకత కలిగి ఉందని అన్నారు. ఆదివాసీల అభ్యున్నతికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని తెలిపారు.అనంతరం రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ కు రాఖీ కట్టిన పాఠశాల విద్యార్థులు,మహిళా ఉపాధ్యాయులు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీడీవో, మాజీ మున్సిపల్ చైర్మన్, పీఏసిఎస్ చైర్మన్ , డి టి డబ్ల్యూ ఓ చత్రు నాయక్, హాస్టల్ వార్డెన్లు లక్ష్మయ్య శేఖర్ రెడ్డి పూల్య నాయక్ సైదా నాయక్ లింగయ్య రాములు రమేష్ పరంజ్యోతి రాపోలు నిరంజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనుబంధాలకు గుర్తుగా రక్షాబంధన్ వేడుకలు





వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి రాయికల్ ఆగష్టు 9అనురాగం, అనుబంధం, ఆత్మవిశ్వాసం.. అన్నీ సమపాళ్లలో కలిసిన బంధమే రక్తసంబంధం, ఎల్లలు లేని ప్రేమకు, వెలకట్టలేని విలువలకు ఇది ఓ చిహ్నం. కలిసిమెలిసి పెరిగినా.. అల్లరి చేస్తూ గడిపినా.. కష్టాల్లో తోడుగా నిలిచినా సోదర సోదరీమణుల ప్రేమ ఎప్పుడూ త్యాగాన్నే కోరుకుంటుంది. నేడు (శనివారం) రాఖీ పౌర్ణమిని (రక్షా బంధన్) పురస్కరించుకుని కష్ట సుఖాల్లో కంటికిరెప్పలా కలిసిమెలిసి ఉంటున్న తోబుట్టువులందరికీ శుభాకాంక్షలు...రక్షా బంధన్' తోబుట్టువులకు పవిత్రమైన పండుగ. ప్రతి కష్టంలో సోదరులు తోడుంటారనే విశ్వాసానికి గుర్తు. 'రాఖీ' పండుగ శ్రావణ మాసంలో జరుపుకుంటారు. సోదర, సోదరీమణుల మధ్య అనుబంధాన్ని ఈ పండుగ గుర్తు చేస్తుంది. రాఖీ అంటే రక్షణ అని అర్థం. సోదరి తన సోదరుడికి రాఖీ కట్టి జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఎల్లవేళలా అండగా, రక్షణగా ఉండాలని ఆకాంక్షిస్తారు. రాఖీ పండుగను కుటుంబసభ్యులు, స్నేహితులతో కలిసి జరుపుకుంటారు. రాఖీ పౌర్ణమిని ఒక్కో రాష్ట్రంలో ఒక్కో పేరుతో పిలుస్తారు. రక్షా బంధన్ వేడుక తరతరాలుగా వస్తోంది. ఈ పండుగకు సంబంధించి కొన్ని కథనాలు ప్రచారంలో ఉన్నాయి. వ్యాస భగవానుడి విష్ణు పురాణంలో రాఖీ పౌర్ణమిని 'బలేవా' అని పిలిచేవారు. బలి చక్రవర్తి మహా విష్ణువు భక్తుడు. ఆయన తన అపారమైన భక్తితో విష్ణువుని తనవద్దే ఉంచుకుంటాడు. విష్ణువు లేని వైకుంఠం వెలవెలబోతుండటంతో శ్రీ మహాలక్ష్మి 'పౌర్ణమి' నాడు బలి చక్రవర్తికి రాఖీ కట్టింది. లక్ష్మీదేవిని ఏం కావాలో కోరుకోమని బలి చక్రవర్తి అడగ్గా.. లక్ష్మీదేవి మహావిష్ణువును తనతో పంపాలని కోరడంతో వెంటనే అంగీకరిస్తాడు. మహాభారతంలో శ్రీకృష్ణుడు శిశుపాలుడిని సంహరించే సమయంలో అతడీ వేలికి గాయమవుతుంది. అ సమయంలో ద్రౌపది తన చీర కొంగును చించి కృష్ణుడి వేలికి కట్టగా.. దానికి ప్రతిఫలంగా కృష్ణుడు ఎప్పటికీ నీకు రక్షణగా ఉంటానని ఆమెకు మాట ఇస్తాడు. తదనంతరం దుశ్శాసనుడు ద్రౌపది వస్త్రాపహరణానికి ప్రయత్నించినప్పుడు కృష్ణుడు ఆమెను ఆదుకుంటాడు.

### మార్కెట్లో రాఖీల సందడి

రాఖీ పండుగ నేపథ్యంలో జగిత్యాల జిల్లా లోని రక్షణ బంధం దుకాణాలు రకర కాల రాఖీల విక్రయాలతో జోరందుకున్నాయి. గత మూడు రోజులుగా స్టాల్స్ పెట్టి రాఖీలు విక్రమిస్తున్నారు. మార్కెట్లో రాఖీలు రూ.10 నుంచి రూ.3 వేలుపైనే ధరల్లో అందుబాటులో ఉన్నాయి. స్వీట్స్, డ్రై ఫ్రూట్స్ విక్రయాలు పెరిగాయి. శ్రావణ శుక్రవారం, రెండో శనివారం కలిసిరావడం. స్కూళ్లు, కళాశాలలు సెలవు కావడంతో మార్కెట్ కూడళ్లు కిక్కిరిసి పోయాయి.

# అంగరంగ వైభవంగా నీళ్ల ఆర్వికగౌడ్ మొదటి పుట్టినరోజు వేడుకలు

## హాజరైన స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్.. చిన్నారి నీళ్ల ఆర్విక గౌడ్ ను ఆశీర్వదించిన నీళ్ల శ్రీధర్‌గౌడ్ మిత్రబృందం





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని జైహింద్ ఫంక్షన్ హాల్ లో నీళ్ల మహేష్ గౌడ్ –సుప్రజల కూతురు చిన్నారి నీళ్ల ఆర్విక గౌడ్ మొదటి పుట్టినరోజు వేడుకల్ని ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల్లో స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ కుటుంబ సభ్యులతో హాజరై చిన్నారి ఆర్వికను ఆశీర్వదించారు,ప్రముఖ కన్స్ట్రక్షన్ బిల్డర్ నీళ్ల శ్రీధర్ గౌడ్ మిత్రబృందం పాల్గొని చిన్నారి నీళ్ల ఆర్విక గౌడ్ ను ఆశీర్వదించారు, హైకోర్టు న్యాయవాది రాపర్తి వెంకటేష్ గౌడ్, యువ పారిశ్రామికవేత్త రాపర్తి సంతోష్ గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీళ్ల లింగస్వామి గౌడ్, దోర్నాల శ్రీను, శ్రీధర్ రాజు, పున్న బలరాం, నీళ్ల మహేష్ గౌడ్ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం....

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 9 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం సందర్భంగా శనివారం రోజున గ్రామ ఆదివాసి నాయక్ పోడ్ సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రదాన కూడలిలో కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసి జాతుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో ఏటా ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం గా నిర్వహిస్తున్నామ ని అన్నారు... అనంతరం అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఆదివాసి నాయకపోడు సేవా సంఘం అధ్యక్షులు గోపి ప్రసాద్, కోశాధికారి రాజేందర్, కార్యవర్గం సభ్యులు ఎదండి నరేష్, బొమ్మన ముత్తన్న, ధనుంజయ్, సత్తయ్య, సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



# యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

## లిఆసుపత్రిలో రోగుల సహాయకులకు అల్పాహార వితరణ

మిర్యాలగూడ , ఆగస్టు 9:– (వార్త మిర్రర్) యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని శనివారం మిర్యాలగూడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ అజారుద్దీన్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో రోగుల సహాయకులకు నిత్యం అల్పాహార వితరణ కార్యక్రమంలో భాగంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్ దాతృత్వం వహించి అల్పాహారం వితరణ కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ లయన్ లీడర్ డైమండ్ మాశెట్టి శ్రీనివాస్, లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ అధ్యక్ష కార్యదర్శులు బి.ఎం. నాయుడు, కూటాల రాంబాబు, లయన్ కోలా సైదులు ముదిరాజ్, నల్గొండ డీసీసీ జనరల్ సెక్రటరీ చిలుకూరి బాలు, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ పర్వేజ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు అరిఫ్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు సతీష్ నాయుడు, శివమణి, మహేందర్, ఇమ్రాన్ పాల్గొన్నారు.



# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ బి కే యాదవ్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బద్దుల మురళీకృష్ణ యాదవ్

వార్త మిర్రర్, మల్కాజిగిరి:అన్న చెల్లెల అనుబంధానికి రాఖీ పండుగ నిదర్శనమని బి కే యాదవ్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బద్దుల మురళీకృష్ణ యాదవ్ పేర్కొన్నారు. రాఖీ పండుగ సందర్భంగా సంస్థాన్ నారాయణ పురం గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మురళీ యాదవ్ మాట్లాడుతూ తమ అక్క, చెల్లమ్మలకు జీవితాంతం తాము తోడుగా ఉంటామని రాఖీ పండుగ పర్వదినాన వారి సోదరులు ప్రమాణం చేస్తూ పండుగ శుభాకాంక్షలు తెలుపుతారని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ సోదరి సోదరులతో ఆనందోత్సవాల మధ్య పండుగ జరుపుకోవాలని సూచించారు.






# ఈటల రాజేందర్ కు రాఖీ కట్టిన శ్లోకానందిని

కాప్రా,వార్త మిర్రర్,ఆగస్ట్09:రాఖీ పండుగ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం మీర్ పేట్ హౌసింగ్ బోర్డ్ కాలనీ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రామ్ ప్రదీప్ మునుగంటి కుమార్తె మునుగంటి శ్లోక నందిని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటాల రాజేందర్ కు వారి నివాసంలో రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీ ఈటల రాజేందర్ చిన్నారి మునుగంటి శ్లోకా నందిని ని ఆశీర్వదించారు.




# 4,600 ఉద్యోగులను తొలగించిన పేటీఎం

ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు 4,600 మంది ఉద్యోగులను తొలగించినట్టు ప్రకటించింది. గురువారం కంపెనీ విడుదల చేసిన తన వార్షిక నివేదిక ప్రకారం, 2023-24లో కంపెనీలో మొత్తం 43,960 మంది ఉద్యోగులు ఉన్నాయని, 2024-25 నాటికి ఇది 39,368కి తగ్గించినట్టు పేర్కొంది.సంస్థను మరింత లాభదాయకంగా, చురుగ్గా కార్యకలాపాలు నిర్వహించే వ్యూహాత్మక ప్రయత్నంలో భాగంగా ఉద్యోగుల సంఖ్యను తగ్గించినట్టు కంపెనీ వివరణ ఇచ్చింది. సిబ్బంది తగ్గించే ఈ నిర్ణయం కారణంగా కంపెనీ రూ. 651 కోట్ల వరకు ఖర్చులను తగ్గించేందుకు వీలైంది. ఈ అంశంపై పేటీఎం వ్యవస్థాపకుడు, సీఈఓ విజయ్ శేఖర్ శర్మ మాట్లాడుతూ. పెట్టుబడుల ఉపసంహరణ, వ్యాపారాల తగ్గింపు వంటి కఠిన నిర్ణయాల వల్లనే ఉద్యోగుల సంఖ్యను తగ్గించాం.

కంపెనీ ఖర్చులను తగ్గించుకుంటూనే, కొత్త అవకాశాల్లో పెట్టుబడుల కోసం కృషి చేస్తున్నట్టు వాటాదారులకు రాసిన లేఖలో పేర్కొన్నారు. మొత్తం ఉద్యోగల సంఖ్యను తగ్గించినప్పటికీ, పేటీఎం తన నెట్‌వర్క్‌ను విస్తరించడానికి ఇప్పటికీ తన సేల్స్ విభాగంలో పెట్టుబడులను కొనసాగిస్తోందని శర్మ వెల్లడించారు.

# 'యూనివర్శల్ లైసెన్స్' పొందిన ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్




దేశంలో పనిచేస్తున్న 11 చిన్న ఫైనాన్స్ బ్యాంకులలో అతిపెద్దదైన ఏయూ బ్యాంక్ గురువారం 'సూత్రప్రాయంగా' ఆమోదం పొందింది. ఇది బ్యాంకు ప్రయాణంలో ఒక మైలురాయిగా ఉండనుంది. దీనివల్ల దేశంలోని ఇతర చిన్న బ్యాంకులు కూడా పెద్ద బ్యాంకులుగా మారడానికి తలుపులు తెరుస్తుంది. ఇప్పటికే ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు కూడా యూనివర్శల్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నాయి. చివరిసారిగా 2014లో ఆర్‌బీఐ బంధన్ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ(ఇప్పుడు ఐడీఎఫ్‌సీ ఫస్ట్) బ్యాంకులకు ఈ తరహా బ్యాంకింగ్ లైసెన్స్ మంజూరు చేసింది.

స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ రంగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇప్పటివరకు ఈ విభాగంలో ఉన్న ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్(ఏయూఎస్ఎఫ్‌బీ) ఇకపై పూర్తిస్థాయిలో వాణిజ్య బ్యాంకుగా మారనుంది. దీనికి సంబంధించి భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) ఏయూఎస్ఎఫ్‌బీకి యూనివర్శల్ లైసెన్స్ మంజూర్ చేసింది. దీంతో గత దశాబ్ద కాలంలోనే తొలిసారి ఈ లైసెన్స్ పొందిన బ్యాంకుగా నిలిచింది.

కేంద్ర బ్యాంకు మార్గదర్శకాల ప్రకారం, కనీస నికర విలువ రూ. 1,000 కోట్లతో పాటు ఇతర నిర్దిష్ట ప్రమాణాలు కలిగి ఉన్న లిస్టెడ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు సాధారణ, కమర్షియల్ బ్యాంకుల తరహాలో సేవలందించేందుకు అర్హత సాధిస్తాయి.

# ఎల్ఐసి ఫలితాలు ఆకర్షణీయం




దేశంలోనే అతిపెద్ద బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 4 శాతం వృద్ధితో రూ.10,957 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.10,544 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.1,14,230.23 కోట్ల నికర ప్రీమియం ఆదాయం చోటు చేసుకోగా.. గడిచిన క్యూ1లో 4.7 శాతం పెరిగి రూ.1,19,618.41 కోట్లకు చేరింది. కొత్త వ్యాపారం 20.75 శాతం పెరిగి రూ.1,944 కోట్లుగా నమోదయ్యింది. "ఏడాదికేడాదితో పోల్చితే నూతన వ్యాపారం భారీగా పెరిగింది. మరోవైపు వ్యయ నిష్పత్తి 10.47 శాతం తగ్గింది." అని ఎల్ఐసి సిఇఒ, ఎండి ఆర్ దొరైస్వామి తెలిపారు. 2025 జూన్ ముగింపు నాటికి ఎల్ఐసి ఆస్తుల నిర్వహణ విలువ (ఏయుఎం) 6.47 శాతం పెరిగి రూ.57.05 లక్షల కోట్లకు చేరింది. భారత స్థూల బీమా వ్యాపారంలో 63.51 శాతం మార్కెట్ వాటాతో ఈ రంగంలో ఆధిక్యతను కలిగి ఉన్నట్లు ఎల్ఐసి వెల్లడించింది. గడిచిన జూన్ త్రైమాసికంలో కొత్తగా వ్యక్తిగత సెగ్మెంట్‌లో 30,39,709 పాలసీలను విక్రయించింది. గతేడాది ఇదే త్రైమాసికంలోని 35,65,519 పాలసీలతో పోల్చితే 14.75 శాతం పెరుగుదల నమోదయ్యిందని ఎల్ఐసి తెలిపింది.

# ట్రంప్ టారిఫ్ భయాలు నష్టాల్లో దేశీయ మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లను ట్రంప్ టారిఫ్ భయాలు వెంటాడుతున్నాయి. సుంకాలపై వాణిజ్య చర్చలు ఉండబోవని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రకటన మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపింది. అటు అంతర్జాతీయ పరిణామాలూ సూచీల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. దీంతో శుక్రవారం నాటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 300 పాయింట్లకు పైగా నష్టంతో ట్రేడ్ అవుతోంది.

నిఫ్టీ 24,600 మార్క్ కోల్పోయింది. ఉదయం 9.30 గంటల సమయంలో సెన్సెక్స్ 305.11 పాయింట్లు పడిపోయి 80,318.15 వద్ద కొనసాగుతోంది. నిఫ్టీ 79.2 పాయింట్ల నష్టంతో 24,516.95 వద్ద ట్రేడ్ అవుతోంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 2 పైసలు తగ్గి 87.60గా కొనసాగుతోంది. నిఫ్టీలో ట్రెంట్, బజాజ్ ఫైనాన్స్, ఎన్టీపీసీ, హీరో మోటార్స్, టైటాన్ కంపెనీ షేర్లు రాణిస్తున్నాయి. భారతీయ ఎయిర్‌టెల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, హిందాల్కో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు ఒత్తిడికి గురవుతున్నాయి. ఆసియా పసిఫిక్ మార్కెట్లు శుక్రవారం మిశ్రమంగా కదలాడుతున్నాయి. జపాన్ నిక్కీ 2 శాతం మేర లాభాల్లో రాణిస్తోంది. హాంకాంగ్ హాంగ్‌సెంగ్ సూచీ 0.76 శాతం, దక్షిణకొరియా కోస్పి 0.13శాతం, ఆస్ట్రేలియా ఏఎస్ఎక్స్ సూచీ 0.29శాతం మేర నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి. అమెరికా మార్కెట్లు గురువారం మిశ్రమంగా ముగిశాయి. డోజోన్స్ 0.5శాతం, ఎస్అండ్‌పీ 500 సూచీ 0.1శాతం కుంగాయి. నాస్‌డాక్ మాత్రం 0.3 శాతం లాభపడింది.

# జీవితకాల గరిష్ఠాలకు చేరిన బంగారం



దేశీయంగా మరోసారి బంగారం ధరలు రికార్డు గరిష్ఠాలను చేరాయి. అమెరికా ప్రభుత్వం భారత దిగుమతులపై 25 శాతం అదనపు సుంకాన్ని ప్రకటించిన తర్వాత పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడులపై ఆసక్తి చూపడంతో అంతర్జాతీయంగా పసిడికి గిరాకీ ఊపందుకుంది. ఈ క్రమంలోనే దేశీయంగా కూడా గురువారం ధరలు రూ.3,600 పెరిగి రికార్డు స్థాయిలో రూ.1,02,620కి చేరుకున్నాయి. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం, దేశ రాజధాని ఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పసిడి పది గ్రాములు రూ. 1,02,620(అన్ని పన్నులు కలిపి) జీవితకాల గరిష్ట స్థాయికి చేరుకుంది.

హైదరాబాద్ మార్కెట్లోనూ దాదాపు ఇంతే ఉంది. ఆభరణాల తయారీలో వాడే 22 క్యారెట్ల బంగారం రూ. 94,000కు చేరుకుంది. వెండి ధరలు సైతం కిలో రూ. 1,500 పెరిగి రూ. 1,14,000కి చేరుకున్నాయి(అన్ని పన్నులు కలిపి). దీనికి ప్రధానంగా ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న వాణిజ్య ఉద్రిక్తతలే కారణమని పరిశీలకులు చెబుతున్నారు. ముఖ్యంగా భారత్‌పై అమెరికా అదనపు సుంకాన్ని ప్రకటించడంతో రెండు దేశాల మధ్య పరిస్థితులు మరింత ముదిరాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ అన్నారు.


చిప్ దిగుమతులపైనా 100 శాతం సుంకాలు ఉంటాయని ట్రంప్ బెదిరించడంతో బంగారానికి గిరాకీ ఒక్కసారిగా పెరిగింది. వీటికి తోడు అమెరికా ఫెడ్ వడ్డీ రేట్ల కోత, డాలర్ విలువ క్షీణత వంటి అంశాలు కూడా దోహదపడ్డాయి. ఫలితంగా గ్లోబల్ మార్కెట్లలో ఔన్స్ బంగారం 3,379.15 డాలర్లకు చేరుకుంది.

# దేశంలో డేటా భద్రతకు అయ్యే సగటు ఖర్చు రూ. 22 కోట్లు



దేశంలో డేటా ఉల్లంఘనలకు సంబంధించి కంపెనీలు చేసే ఖర్చు గణనీయంగా పెరిగిందని ఓ నివేదిక వెల్లడించింది. 2025లో సగటున ఒక్కో సంస్థ చేసే ఖర్చు 13 శాతం పెరిగి రూ. 22 కోట్లకు చేరుకుందని, గతేడాది ఇదే సమయంలో ఈ వ్యయం రూ. 19.5 కోట్లుగా ఉందని గురువారం ప్రకటనలో టెక్ దిగ్గజం ఐబీఎం తెలిపింది. అయితే, ఉల్లంఘనలు జరగకుండా డేటా భద్రత కోసం అయ్యే ఖర్చులు పెరిగినప్పటికీ, కృత్రిమ మేధ(ఏఐ) భద్రత ఇప్పటికీ బలహీనంగానే ఉందని ఐబీఎం నివేదికలో పేర్కొంది. ఫిషింగ్, వ్యక్తిగత సమాచారాన్ని సేకరించేందుకు మోసపూరిత మెసేజ్ లేదా మెయిల్ వంటి ఘటనలే ఎక్కువగా జరుగుతున్నాయని, మొత్తం సైబర్ దాడుల్లో వీటి వాటాయే 18 శాతం ఉందని నివేదిక తెలిపింది. దీని తర్వాత థర్డ్ పార్టీ అమ్మకాలు, సరఫరా హామీ మోసాలు 17 శాతం, వ్యవస్థలపై దాడి 13 శాతంగా ఉన్నాయి. దేశంలో రీసెర్చ్ రంగాలు ఇలాంటి డేటా ఉల్లంఘనలను ఎదుర్కొనేందుకు ఎక్కువ ప్రభావితం అవుతున్నాయని నివేదిక స్పష్టం చేసింది. ఈ రంగంలోని సంస్థలు దీనికోసం అత్యధికంగా రూ. 28.9 కోట్ల వరకు ఖర్చు చేస్తుండగా, రవాణా పరిశ్రమ రూ. 28.8 కోట్లు, పారిశ్రామ రంగం రూ. 26.4 కోట్లను ఖర్చు చేస్తున్నాయి. మరోవైపు, ఏఐ విస్తృతంగా వాడుకలో ఉన్న నేపథ్యంలో, దాదాపు 60 శాతం సంస్థలు ఇంకా ఏఐ పాలసీని సిద్ధం చేసుకోలేదని, కొన్ని కంపెనీలు అటువంటి పాలసీని అభివృద్ధి చేస్తున్న దశలో ఉన్నాయని నివేదిక తెలిపింది. చాలా కంపెనీలు మళ్లీ అవకాశం ఉండదనే హడావుడిలో ఏఐని ఉపయోగించడంపై దృష్టి సారించాయి కానీ ఏఐ భద్రత, పాలసీని దాటవేస్తున్నాయని అభిప్రాయపడింది. వ్యాపార కార్యకలాపాల్లో ఏఐని విరివిగా వాడుతున్నప్పటికీ, భద్రత, పాలసీ విషయంలో కంపెనీలు వెనుకబడిపోతున్నాయని ఐబీఎం ఇండియా, దక్షిణాసియా టెక్నాలజీ వైస్ ప్రెసిడెంట్ విశ్వనాథ్ రామస్వామి అన్నారు.

# అధిక సుంకాలతో వృద్ధికి దెబ్బ..!



భారత ఉత్పత్తులపై అమెరికా ప్రకటించిన అధిక సుంకాలు మన ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపనున్నాయని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు అన్నారు. యుఎస్ సుంకాలతో భారత ఆర్థిక వ్యవస్థ తన వృద్ధి రేటులో 50 బేసిస్ పాయింట్ల (0.5 శాతం) తగ్గుదలను చవి చూడనుందన్నారు. అయితే.. భారత్ ఈ తగ్గుదలను ఒక సంవత్సరం వరకు మాత్రమే తట్టుకోగల సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు.

ఇది ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం కొనసాగితే ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని ఫైనాన్సియల్ ఎక్స్‌ప్రెస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సుబ్బారావు అన్నారు. "భారత ఆర్థిక వ్యవస్థ బలమైన పునాదులపై ఉంది. 50 బేసిస్ పాయింట్ల వృద్ధి తగ్గుదలను ఒక సంవత్సరం పాటు తట్టుకోగలదు. కానీ అది ఎక్కువ కాలం కొనసాగితే ముఖ్యంగా ఎగుమతులు, ద్రవ్యోల్బణం, విదేశీ మారక ద్రవ్యం స్థిరత్వంపై ఒత్తిడి పెరుగుతుంది." అని సుబ్బారావు అన్నారు. ప్రస్తుతం భారత్ 7 శాతం మేర వృద్ధిని నమోదు చేస్తోందని సుబ్బారావు తెలిపారు. ట్రంప్ విధించిన అధిక సుంకాలు, అంతర్జాతీయ వాణిజ్య ఆందోళనలు, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, భౌగోళిక రాజకీయ అనిశ్చితులు భారత వృద్ధిని ప్రభావితం చేసే అవకాశం ఉందన్నారు. యుఎస్ అధిక సుంకాలు ఎగుమతి ఆదాయాన్ని తగ్గించి, ద్రవ్యోల్బణాన్ని పెంచే అవకాశం ఉందన్నారు. అయితే.. ఫార్మాస్యూటికల్స్, ఎలక్ట్రానిక్స్ వంటి రంగాలు ఈ టారిఫ్‌ల నుంచి మినహాయింపు ఉండటం..

భారత్‌కు కొంత ఊరటనిస్తుందన్నారు. ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి భారత్ కొత్త వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవాలని సూచించారు. దేశీయ తయారీని ప్రోత్సహించాలని, ఇతర ఇంధన మార్కెట్లను అన్వేషించాలని సుబ్బారావు సూచించారు. ఆసియా, ఆఫ్రికా, యూరోపియన్ దేశాలతో కొత్త వాణిజ్య ఒప్పందాలపై దృష్టి పెట్టాలన్నారు.